# Government Degree College for Women, Sangareddy

## Department of Commerce

## Report

# VIPANI-2022-2023

## (Women Entrepreneurship Day)

## Date: 17-12-2022

## VIPANI (Women Entrepreneurship Day)

**Title - "*VIPANI (FETE) An exhibition cum sale of handicraft items and food items by the students.*"**

Department of Commerce is conducting VIPANI an Exhibition and sale of products and services by students since 9yrs, which helps them to develop team work, entrepreneur skills and to earn while learning. It is one of the best practices of the department and institution. All the departments to participate in this program. Detailed report of which is as follows:

**Goal:**

- To make the students earn while learning and to make them self sufficient.
- To impart several entrepreneurial skills.
- To inculcate dignity of labour.
- To bring out innovative ideas and inherent skills of students.
- To inculcate the concept of waste management technique.
- To help inculcate healthy competitive spirit.
- To instil the spirit of start-ups for self Employment.
- To exchange the views about skills required to be a successful entrepreneur.

**Context:**

Since the students belong to rural areas and first generation learners they don't have exposure to entrepreneurial skills. Though theoretical knowledge is provided in class they lack practical knowledge. So, such an event provides an opportunity to get them exposed to the practical problems, they need to encounter while dealing with business transactions.

**Practice:**

- Prior to the event a workshop is conducted to exchange ideas relating to various entrepreneurial skills required for marketing of goods and services and to make best use of low cost materials and scrap . Later on one day is allotted for conducting the event.
- Students display and sell many handicraft items and food items prepared by them on that day. Hand bags, Cell pouches, flower vases made with ice cream sticks and many other items are exhibited and sold.
- Sorghum (jawar) rotis prepared by them on traditional Chula is the most popular item of the event bagging first prize.

**Evidence of success:**

- Firstly students cultivate organised way of doing things.
- It enhances competitive spirit, above all it provides them considerable income to meet their expenses.
- Helped in waste management Techniques

**Problems encountered:**

Due to lack of permanent stalls or a hall, this event is restricted to one day only. All items need to be arranged in the morning and by evening they have to be removed. If permanent stalls and proper security can be provided it can be continued for two days.

**Impact:**

Many students felt that it is a very beneficial program to them. It helped in earning some amount which can be used to meet their academic expenses. They even expressed that with this even they gained and improved necessary entrepreneurial skills and team work. Evidence was based on the feedback and financial statements prepared by them.

# Evidence of VIPANI – Gallery

















Games


COMMERCE BLOCK




ఈనాడు
epaper.eenadu.net

# నైపుణ్యానికి అందలం.. ఉపాధికి ప్రోత్సాహం

**మహిళా డిగ్రీ కళాశాలలో నేడు 'విపణి'**

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

ఈ రోజుల్లో చదువు ఒక్కటే సరిపోదు. డిగ్రీలు ఎన్ని ఉన్నా ఉపాధి, ఉద్యోగావకాశాలు గగనమే. చదువుకునే సమయం నుంచే నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. అవకాశాల కోసం ఎదురు చూడటం కాకుండా ఉపాధి కల్పించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి. సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇదే చేస్తున్నారు. ఇందులో భాగంగా విపణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కథనం.

## జిల్లాలో ఒకే ఒక్కటి..

జిల్లాలో ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల



సంగారెడ్డిలో మాత్రమే ఉంది. ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు మంజూరు చేశారు. ప్రస్తుతం 340 మంది విద్యార్థినులు చదువుతున్నారు. న్యాక్‌లో మంచి గ్రేడింగ్ సైతం సాధించారు.

**వివరాలిలా..**

| సంవత్సరం | విద్యార్థినులు |
|---|---|
| ప్రథమ | 135 |
| ద్వితీయ | 120 |
| తృతీయ | 85 |

## వ్యాపారంలో రాణించేలా..

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు స్టాల్స్ ఏర్పాటు చేస్తారు. వీటిల్లో ప్రదర్శించే వస్తువుల్లో ఎక్కువగా వారు సొంతంగా తయారు చేసినవే ఉంటాయి. కుట్లు, అల్లికలు, డిజైన్ చేసిన దుస్తులను విక్రయిస్తారు. వివిధ వంటకాలు నోరూరిస్తాయి. విద్యార్థులే వండి స్టాల్స్ ద్వారా విక్రయిస్తారు. విద్యార్థినుల్లో ఎవరు ఎక్కువ ఆదాయం సాధిస్తే వారికి మార్కులు వేసేందుకు పరిశీలన బృందం ఉంటుంది. వ్యాపార రంగంలో రాణించేలా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తారు.

## సాధికారత దిశగా అడుగులు..

–హుమేరా సయీద్, ప్రిన్సిపల్

విద్యార్థినులను ఇప్పటి నుంచే ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేయించాలన్న లక్ష్యంతో విపణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఎవరికి వారు సొంతంగా వ్యాపారుల్లా మారిపోతారు. వినియోగదారులను ఆకట్టుకునేందుకు పోటీ పడతారు. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు దక్కకపోయినా వ్యాపార రంగంలో రాణించేలా వారిలో నైపుణ్యాలు పెరిగేలా చూస్తున్నాం.

Date : 17/12/2022 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 01

## گورنمنٹ ڈگری کالج سنگاریڈی میں نمائش کا انعقاد

سنگاریڈی 18 ڈسمبر (نامہ نگار) پرنسپل ڈاکٹر حمیرہ سعید گورنمنٹ ڈگری کالج برائے خواتین سنگاریڈی کی اطلاع کے بموجب کالج ہذا میں شعبہ کامرس کی جانب سے تجارتی نمائش و دلچسپ نمائش کا انعقاد عمل میں آیا جس میں کالج کی طالبات کی جانب سے 42 دوکانات





جن میں چکن بریانی *ترکاری کی بریانی *گلاب جامن *روٹی *پانی پوری کے علاوہ دیگر دوکانات وغیرہ لگائے گئے۔ اس موقع پر ضلع ایڈیشنل کلکٹر راجرشی شاہ نے بحیثیت مہمان خصوصی شرکت کرتے ہوئے اپنے خطاب میں کالج کی طالبات کی جانب سے نمائش میں پیش کی گئی کھانے کی عمدہ قسم کے غذاؤں کو دیکھ کر خوشی کا اظہار کیا اور ان طالبات کی ہمت اور حوصلہ افزائی کی۔ اس موقع پر کالج کے تمام لکچررس شعبہ سائنس ملیکا *روحی ترنم *سوریہ کماری شعبہ ہندی *ڈاکٹر راجندر پرساد *شعبہ معاشیات کلیم الدین *شعبہ تاریخ محمد نعیم الدین *کرشنا پریہ *شعبہ کامرس یم۔ اشوک کے علاوہ طالبات کی کثیر تعداد موجود تھی۔

ABN ఆంధ్రజ్యోతి

## నైపుణ్యాల పెంపునకు విపణి ఓ వేదిక

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించుటకు విపణి ఒక వేదికగా ఉపయో గపడుతుందని అదనపు కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ హుమేరాసయీద్ ఆధ్వర్యంలో శనివారం విపణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాల కోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. వ్యాపార రంగంలో రాణించేలా విద్యార్థుల నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన 42 స్టాల్స్‌ను పరిశీలించారు.

నమస్తే తెలంగాణ
E-PAPER
GET IT ON Google Play
Available on the App Store

...ంది ఫైనల్ రాత పరీక్ష ...రాధించారని తెలిపారు. ...ప్రారంభమైన దేహదా ...ను ఎలాంటి అవకతవ



అభ్యర్థుల పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్పీ రమణకుమార్

గత్యం ఉన్నప్పటికి పింఛన్ రావడం లేదని, కార్డు వచ్చి పింఛన్ రాని వారి జాబితా, కొత్త పింఛన్ల జాబితా అందజేస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని డీఆర్డీవో శ్రీనివాస్‌కు సూచించారు. విద్యుత్

జిల్లాలో 40 బృందాలను ఏర్పాటు చేసిన తగు శిక్షణ ఇవ్వడంతో పాటు అద్దాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మాత శిశుసం రక్షణ కేంద్రంలో గత నెలలో రికార్డు స్థాయిలో

దన్నారు. ఈ సందర్భం... పాటు పంచాయతీరాజ్ ... దయాకర్‌రావు, వైద్యారో... రావులకు ఎమ్మెల్యే కృత...

# విపణి అదుర్స్

- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల స్టాళ్ల ప్రదర్శన
- ప్రారంభించిన సంగారెడ్డి అదనపు కలెక్టర్ రాజర్షి షా

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 17: నిత్యం పుస్తకాలతో బిజీబిజీగా ఉండే విద్యార్థినులు సరదాగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వారికి వచ్చిన వంటలు చేయడంతోపాటు వివిధ హస్తకళలను ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే విపణి (సంత) కార్యక్రమాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ రాజర్షి షా ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన వివిధ హస్తకళలను తిలకించి వారిని అభినందించారు. వారు తయారు చేసిన



సంగారెడ్డిలో విద్యార్థుల తయారు చేసిన జ్యూట్ బ్యాగులు తిలకిస్తున్న అదనపు కలెక్టర్ రాజర్షి షా

ఆయా ఆహార పదార్థాలను రుచి చూసిన అదనపు కలెక్టర్ విద్యార్థినుల నైపుణ్యాన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చదువులతోపాటు తమ ఉన్న నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో నిర్వహించిన విపణి కార్యక్రమం చాలా బాగున్నదని కితాబిచ్చారు.

### ఆకట్టుకున్న స్టాళ్లు

కళాశాలలో ఏర్పాటు చేసిన విపణిలో భాగంగా విద్యార్థినుల స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. జొన్న రొట్టెలు, పోలెలు, బిర్యానీ, మిరపకాయ బజ్జీలు, పానీ పూరి, సున్నుండలు, బెల్లం పట్టీలు వంటి అనేక ఆహార పదార్థాలతో పాటు జ్యూట్ బ్యాగులు వంటి హస్తకళలను విద్యార్థినులు ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన ఆయా ఆటల పోటీల్లో పాల్గొని సందడి చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ హుమేరా సయీద్, అధ్యాపకులు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జొన్న రొట్టెలు తయారు చేస్తున్న విద్యార్థినులు



విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకిస్తున్న తోటి విద్యార్థినులు

ఈనాడు
epaper.eenadu.net

– న్యూస్‌టుడే, తాండూరు, బషీరాబాద్ | టీసీ వెంకటేశంగౌడ్, ఉప సర్పంచి గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపణి వీధిలో.. సృజనాత్మక బాటలో..!

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్, అర్బన్

తరగతి గదులు.. పుస్తకాలే వారి లోకం. పాఠాలు వినడం.. అధ్యాపకుల సూచనలు పాటించడం తప్ప బయటి ప్రపంచంతో పరిచయం అంతంతే. అలాంటి విద్యార్థినులు ఒక్కసారిగా విపణి వీధిలోకి అడుగు పెట్టారు. వ్యాపారంపై అవగాహన పెంచుకున్నారు. పుస్తకాల పుటలు తిరగేసిన చేతులతో పూరీలు, బజ్జీలు, బిర్యానీ వండి నోరూరించారు. సృజనాత్మకత చాటేలా హస్తకళలతో ఔరా అనిపించారు. ఇందుకు సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికైంది. శనివారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపణి కార్యక్రమం ఆకట్టుకుంది.

## వ్యర్థానికి రూపమిచ్చి..



చిత్తు కాగితాలు, పాడైన ఫర్నీచర్.. ఇవన్నీ పనికి రానివి అనుకుంటే వ్యర్థాల జాబితాలో చేరిపోతాయి. వీటికి అందమైన రూపమిస్తే ఆకట్టుకుంటాయి. బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఇదే చేశారు. తమ ఇంట్లో వృథాగా ఉన్న వస్తువులను సేకరించి వాటిని అలంకరణ వస్తువులు తీర్చిదిద్ది ప్రదర్శించారు. రూ.50 నుంచి రూ.200 వరకు ధర నిర్ణయించారు. ఇంట్లో ఖాళీగా ఉన్న సమయంలో యూట్యూబ్‌లో చూసి వ్యర్థాలతో అలంకరణ సామగ్రి తయారీ నేర్చుకోవడంతో వారికి కలిసొచ్చింది.

## భోజన ప్రియులను..



'విపణి'లో సుజాత, వైష్ణవి బృందం ఏర్పాటుచేసిన పూరీల స్టాల్ భోజన ప్రియులను ఆకట్టుకుంది. నగదు కష్టాల ఉండకూడదన్న ఉద్దేశంతో డిజిటల్ చెల్లింపు విధానాన్ని అవలంబించారు. తమ చరవాణిలోని యూపీఐ కోడ్‌తో కూడిన ప్రింట్‌ను స్టాల్ వద్ద వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం బయటి మార్కెట్‌లో మాదిరిగానే వీరు కూడా యూపీఐ స్కాన్ విధానాన్ని ఎన్నుకోవడంతో అందరూ ప్రశంసించారు.

## వినియోగదారుల నాడి పట్టి..

బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని రమ్య వినియోగదారుల నాడిని గుర్తెరిగారు. విపణిలో అత్యధికంగా మహిళలే పాల్గొంటారు. విషయాన్ని గుర్తించి అందుకు తగ్గట్టుగా ఫ్యాన్సీ స్టాల్ నెలకొల్పారు. అందరినీ ఆకట్టుకునేలా, వినూత్న వస్తువులు అందుబాటులో ఉంచడంతో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులతో సందడి నెలకొంది. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చినవి సైతం తీసుకొచ్చి విక్రయించి ఆదాయం ఆర్జించారు.



## ఆకట్టుకునేలా..



కళాశాలకు చెందిన రుక్సానా బేగం బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మరో వైపు తనకిష్టమైన మెహందీ వేయడంలోనూ రాణిస్తోంది. విపణిలో భాగంగా మెహందీ డిజైనింగ్ స్టాల్ ఏర్పాటుచేశారు. విద్యార్థినులతో పాటు అధ్యాపకులూ అక్కడ క్యూ కట్టారు. ఇంట్లో ఖాళీగా ఉన్న సమయంలో మెలకువలను నేర్చుకున్నానని రుక్సానా బేగం తెలిపారు.

(c) eenadu
Date : 18/12/2022 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# ...హకారంతోనే లక్ష్యసాధన

అదనపు పాలనాధికారి రాజర్షి షా



మాట్లాడుతున్న రాజర్షి షా

ఏజీఎం అలీబాబా పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో ఉజ్వల భవితకు పునాది

**సంగారెడ్డి టౌన్:** విద్యార్థి దశలోనే ఉజ్వల భవితకు పునాది వేసుకోవాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విపణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థినులను వ్యాపారంలో రాణించేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వేణుగోపాలకృష్ణ, ప్రిన్సిపల్ హుమేరా సయీద్, కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

Date : 18/12/2022 EditionName : TELANGANA( SANGAREDDY )
PageNo : 01